# <u>పత్రికా ప్రకటన</u>

తేది.02.08.2017.

## <u>పటమట పోలీస్‌స్టేషన్ పరిధిలో కార్డెన్ సెర్చ్</u>

విజయవాడ నగర పోలీస్ కమీషనరేట్ పరిధిలో శాంతి భద్రతలను పరిరక్షణ మరియు వివిధ దొంగతనాల నివారణ చర్యలో భాగంగా, చెడునడత కలిగిన వ్యక్తులు, సంఘ వ్యతిరేక శక్తులు, అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తులు, సామాన్య ప్రజానీకాన్ని ఇబ్బందులకు గురిచేసే వారిపై కార్డన్ సెర్చ్‌లను ఆయా పోలీస్‌స్టేషన్ల పరిధిల్లో నిర్వహించడం జరుగుతోంది.

తద్వారా అసాంఘిక శక్తులు, నేరస్థులపై చట్టపరమైన చర్యలు తీసుకుని, సామాన్య ప్రజల్లో భద్రత భావాన్ని పెంపొందించడం జరుగుతోందని తెలియజేస్తూ ప్రజలు ఈ పోలీస్ శాఖ నిర్వహించే ఇటువంటి కార్యక్రమానికి తమ వంతు సహకారాన్ని అందిచాల్సిందిగా కోరుతున్నాము. సంఘ వ్యతిరేక శక్తులు, అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తులు, అనుమానాస్పద వ్యక్తులకు సంబంధించిన ఏదైనా సమచారాన్ని పోలీసులకు తెలియజేసి తమ వంతు తోడ్పాటును అందించాలని విజ్ఞప్తి చేస్తున్నాము.

ది. 02. 08. 2017న పటమట పోలీస్‌స్టేషన్ పరిధి రామవరప్పాడు, రైల్వే స్టేషన్ సమీపంలోని కాలవ మధ్యకట్టపై కార్డన్ సెర్చ్ నిర్వహించి చెడు నడత కలిగిన వ్యక్తులు, రౌడీషీటర్లు మరియు సస్పెక్ట్ షీటర్లు, పాత నేరస్థులు గురించి సమగ్ర సమాచారం సేకరించడంతో పాటు ప్రస్తుతం వారి నడవడిక, కార్యకలాపాలపై ఫీడ్‌బ్యాక్ తీసుకోవడం జరిగింది. **ఇద్దరు అనుమానాస్పద వ్యక్తులను మరియు ఎటువంటి రికార్డు లేని 3 మోటారు సైకిళ్ళను సీజ్ చేయడం జరిగింది.**

మునుముందు ఇటువంటి కార్యక్రమాలను నిర్వహించి శాంతి భద్రతలు, ప్రజల భద్రతను మరింత పెంపొందిస్తామని తెలియజేస్తున్నాము. శాంతి భద్రతల పరిరక్షణ కోసం పోలీసు శాఖ తీసుకుంటున్న ఇటువంటి కార్యక్రమాల వలన ప్రజలు కొంత అసౌకర్యానికి గురయ్యే అవకాశం ఉంది. కావున చైతన్యవంతులైన విజయవాడ నగర ప్రజలు పోలీసు శాఖ చేపడుతున్న చర్యలను అవగాహనతో గ్రహించి సహకరించగలరని కోరుతున్నాము.

పటమట పోలీస్‌స్టేషన్ పరిధి రామవరప్పాడు, రైల్వే స్టేషన్ సమీపంలోని కాలవ మధ్యకట్ట నందు నిర్వహించిన కార్డెన్ సెర్చ్‌లో సెంట్రల్ జోన్ ఏసిపి శ్రీ ఎన్.సత్యానందం గారు, ఇన్‌స్పెక్టర్స్ శ్రీ ఉమామహేశ్వర రావు గారు, శ్రీ దామోదర్ గారు, ఎస్ఐలు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

--xx--